epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సోమవారం, హైదరాబాద్ 10.02.2025 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:111

www.vishalabharati.com



## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

- గవర్నర్ అజయ్‌భల్లాకు రాజీనామా లేఖ
- అమిత్‌షాతో భేటీ అనంతరం రాజీనామా

2 లో

## అడవిలో నెత్తుటేర్లు.. ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### 31 మంది మావోయిస్టులు మృతి

దండకారణ్యంలో నెత్తుటేర్లు పారాయి. పచ్చని ప్రకృతి వనం రుధిరధారలతో ఎరుపెక్కింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన మరో భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనలోనే ఇద్దరు సైనికులు ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. మావోయిస్టుల కోసం డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.



- 20 మంది పురుషులు, 11 మంది మహిళలు
- మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు
- ఇద్దరు జవాన్లు, ఇద్దరు సైనికులు మృతి
- బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్‌వద్ద ఘటన
- దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చేస్తాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రతా దళాలకు కీలక సమాచారం అందింది. దీంతో బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతీ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో ఆదివారం భద్రతా బలగాలు యాంటీ మావోయిస్టు ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజు స్పందించారు. భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు.

ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు. 2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్న నేపథ్యంలో ఆపరేషన్లు వేగవంతమయ్యాయి. నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్, హింసాస్ రైఫిల్, 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్‌తోపాటు పెద్ద ఎత్తున మావోయిస్టులకు సంబంధించిన ఇతర ఆయుధ, వస్తు, సామాగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ జరుగుతుండటంతో

..మిగతా 2 లో

## కాంగ్రెస్ కులగణన చిత్తు కాగితంతో సమానం

- వెంటనే రీసర్వే చేసి లెక్కలు తేల్చాలి
- 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- శాసనసభల్లో బిల్లు పెట్టి ఆమోదించాలి
- అప్పటివరకూ కాంగ్రెస్‌ను వదిలిపెట్టం
- రాష్ట్రంలో 5.5 శాతం జనాభాను తగ్గించారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:** ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పులతడక, అశాస్త్రీయం, అర్ధరహితం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. బీసీలకు అన్యాయం చేయకుండా.. రీసర్వే చేయాలని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. కులగణన ద్వారా రాష్ట్రంలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారని అంటే 22 లక్షల మందిని రాష్ట్రంలో లేనట్లుగా చిత్రీకరించారని కేటీఆర్ మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా బీసీలను తక్కువ చేసి చూపించిన రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీనే దానిని తగులబెట్టారని కేటీఆర్ గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లపై ఆదివారం నాడు బీఆర్ఎస్ అధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించిన

..మిగతా 2 లో



## సర్పంచ్ పదవి @ 27 లక్షలు


- గద్వాల జిల్లా గోకులపాడు గ్రామంలో వేలంపాట
- 27.60 లక్షలకు పదవి దక్కించుకున్న భీమరాజు
- వేలంపాటలో పాల్గొన్న నలుగురు గ్రామస్తులు
- వేలంపాటను ధ్రువీకరించిన గ్రామ ప్రజలు
- ఏకగ్రీవాలకు తావు లేకుండా ఈసీ ప్లాన్

2 లో

## తెలంగాణలో జీబీఎస్ భయం..

- రాష్ట్రంలో తొలి మరణం నమోదు..
- సిద్దిపేట జిల్లాకు చెందిన వివాహిత మృతి
- మహారాష్ట్ర పుణెలో జీబీఎస్‌తో పలువురు మృతి
- ఆందోళన అవసరం లేదంటున్న డాక్టర్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం నమోదు అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ..ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఆమెకు ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకు ఇటీవల కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మించిన తర్వాత నెల రోజుల కిందట



..మిగతా 2 లో



## కమిషన్ల కోసం కాంగ్రెస్‌లో గొడవలు

- దొంగ సర్వేలతో బీసీ జనాభా తగ్గించారు
- ఇక్కడ దోచేసి ఢిల్లీకి సొమ్ములు పంపుతున్నారు
- రేవంత్‌కు రాహుల్ అపాయింట్‌మెంట్ దొరకలేదు
- మాజీ మంత్రి హరీష్ రావు

2 లో

## వన్ స్టేట్.. వన్ ఎలక్షన్

### ఇదే విధానం అనుసరించాలి

- ఒకే దేశం.. ఒకే ఎలక్షన్‌కు మేం అంగీకరించం
- ఇది ప్రధాని మోడీ రహస్య ఎజెండా
- దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలి
- జనాభా దామాషా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనకు మోడీ కుట్ర
- అలా జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం
- అన్ని రాష్ట్రాల్లోనూ ఎంపీ సీట్లు పెంచాలి
- ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ అభివృద్ధి
- మూసీకి పునర్వైభవం తీసుకొస్తాం
- కులగణన చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదం వెనక ఒకే వ్యక్తి ఒకే పార్టీ అనే ప్రధాని మోడీ రహస్య ఏజెండా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా

..మిగతా 2 లో




## కటక్ వన్డేలో రోహిత్ సెంచరీ..

- 16 నెలల తర్వాత తుఫాన్ ఇన్నింగ్స్
- 76 బంతుల్లోనే శతకొట్టిన హిట్‌మ్యాన్
- వన్డే క్రికెట్‌లో 32వ సెంచరీ నమోదు

2 లో

## ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు..?

- ఓట్ల కోసం ఓవైసీతో రేవంత్ కుమ్మక్కు
- బీసీల స్థానాల్లో ముస్లింల పోటీకి కుట్ర
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం
- కేంద్ర మంత్రి బండి సంజయ్

2 లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
10.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily

# అడవిలో నెత్తుటేర్లు..

**తరువాయి భాగం:** మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తామని 'ఎక్స్' వేదికగా పునరుద్ఘాటించారు. "ఛత్తీస్‌గఢ్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. అదేవిధంగా పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లను కూడా కోల్పోయాం. ఈ అమరవీరులకు దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుంది. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదు" అని అమిత్ షా పేర్కొన్నారు.



# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన తన రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన వెంట బీజేపీ, ఎన్‌పీఎఫ్ పార్టీలకు చెందిన 14 మంది ఎమ్మెల్యేలు, మణిపూర్ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎ.శారద, పార్టీ సీనియర్ నేత సంబిత్ పాత్ర ఉన్నారు. ఫిబ్రవరి 10 నుంచి మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సెషన్‌లో బీరెన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజు (ఫిబ్రవరి 7న) ప్రకటించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు శనివారం రోజు (ఫిబ్రవరి 8న) అధికార ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యేలతో బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి సచివాలయంలో భేటీ అయ్యారు. బీజేపీ పెద్దల నుంచి పిలుపు రావడం వల్ల ఆదివారం ఉదయం బీరెన్ సింగ్ హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. అక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. ఢిల్లీ నుంచి ఇంఫాల్‌కు తిరిగి వచ్చిన వెంటనే బీరెన్ సింగ్ నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు రాజీనామా లేఖను అందించారు.

# కాంగ్రెస్ కులగణన చిత్తు కాగితంతో సమానం

**తరువాయి భాగం:**

కులగణనపై వెంటనే రీసర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. రీసర్వే విషయంలో తాము కూడా చొరవ తీసుకుంటామని తెలిపారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొలేదని ఆరోపిస్తున్నారన్న ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే పాల్గొనాలని తొలుత చెప్పారన్నారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని కేటీఆర్ కోరారు.42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకుపోతామన్నారు. బలహీన వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని.. దీనిపై అసెంబ్లీలో ప్రశ్నిస్తామన్నారు. తప్పుల తడకగా ఉన్న కుల గణనను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్ చేశారని.. దాని అమలు ఏమైందన్నారు. ఈ ప్రభుత్వం 15 లక్షల మంది బీసీలను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. 42శాతమని బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పిస్తారని భావించామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సభలో బిల్లు పెట్టాలని కేటీఆర్ కోరారు.

# ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు..? బీసీల జాబితా ఏమైనా మీ అయ్య జాగీరా..? బీసీలను ఉద్ధరిస్తామని చెప్పుకునే బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఒక జాతికి, మరో జాతికి మధ్య తేడాలు తెలుసుకోలేని మూర్ఖత్వపు పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. ముస్లిం, మైనారిటీల ఓట్ల కోసం ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి ముస్లింలను బీసీలలో కలిపే కుట్రకు తెరలేపిందని దుయ్యబట్టారు. బీసీలకు జరిగిన అన్యాయంపై బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి, బీసీలకు అన్యాయం చేసేందుకు రంగం సిద్ధమైందని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో మద్ధతునిస్తున్నామని బీఆర్ఎస్ చెప్పిందని బండి సంజయ్ పేర్కొన్నారు. అందుకే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ కార్ రేసుల్లో బీఆర్ఎస్ నేతలను జైలుకు వెళ్లకుండా ఒప్పందం చేసుకున్నారని బండి సంజయ్ తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌ను అరెస్టు చేయిస్తామన్న కాంగ్రెస్ నేతలు నోరుమూసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ అర్బన్ నక్సలైట్ల చేతుల్లోకి వెళ్లిందని ఆయన ఆరోపించారు. మరోవైపు.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు.. బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేరని బండి సంజయ్ ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఏది అని.. యువత కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టుకొని అడగాలని బండి సంజయ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరు.. పాఠశాలలో కనీస వసతులు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లెక్కలు తప్పుల తడక.. బీసీలు లెక్క పెరగాలి కానీ ఎలా తగ్గుతుందని బండి సంజయ్ ప్రశ్నించారు.

# వన్ స్టేట్.. వన్ ఎలక్షన్

**తరువాయి భాగం:**

పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోడీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెస్‌ను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోడీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోడీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యా రంగంలో మార్పులు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారన్నారు.







# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- వెనుకబడిన కులాల అభివృద్ధి కృషి చేసిన మహనీయుడు పూలే
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- పూలే, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

**విశాలభారతి, పెద్ద అంబర్‌పేట్:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ అని, వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ ఒకటో వార్డులోని రాజీవ్ గృహకల్ప గ్రౌండ్ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మాజ్యోతిరావు పూలే, భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నేత, మల్కాజిగిరి మాజీ పార్లమెంటరీ సభ్యులు సర్వే సత్యనారాయణ , బీఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్‌లు పాల్గొని విగ్రహాల ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... పూలే, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిన రాజీవ్ గృహకల్ప స్థానిక ప్రజలకు, నాయకులకు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల భవిష్యత్తు కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి, కుల మత వర్గ బేధాలు లేకుండా జాతి కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తిత్వం ఉన్న వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. తన ఆశయ సాధనలో భాగంగా భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాది మంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ కీర్తిని పథకాలను రెపరెపలాడించిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని, సమాజం అంధకార చీకట్లో మునిగి ఉండడానికి అవిద్య కారణమని భావించి జ్యోతిరావు పూలే భార్య సావిత్రి భాయి పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేశారన్నారు. స్త్రీలకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్, శ్రీరాములు, విగ్రహ దాత ఈదమ్మల బలరాం, జంగయ్య, నిర్వాహకులు కృష్ణయ్య, గిరీష్, రాము, సత్యనారాయణ, రాంబాబు, స్థానిక దళిత సంఘం నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి @27 లక్షలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని అభ్యర్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందా పోటీ చేద్దామా అని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే కొన్ని గ్రామాలు ఇప్పటి నుంచే ఏకగ్రీవం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లా మావపాడు మండలం గోకులపాడు గ్రామంలో సర్పంచ్ పదవి కోసం వేలం పాట నిర్వహించారు గ్రామస్తులు. వేలం పాటలో బి.భీమరాజు అనే వ్యక్తి సర్పంచ్ పదవిని 27 లక్షల 60 వేలకు దక్కించుకున్నారు. వేలం పాటలో నలుగురు గ్రామస్తులు పాల్గొన్నారు. అయితే వేలం పాటను ధ్రువీకరించిన గ్రామస్తులు ..ఈ విషయాన్ని బయటకి పొక్కకుండా చూస్తున్నారు .

అయితే పంచాయతీ ఎన్నికల్లో ఈ సారి ఏకగ్రీవాలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్లాన్ చేస్తున్నది. ఈ మేరకు స్టేట్‌ఎలక్షన్ కమిషన్ కొత్త ప్రతిపాదనలను రెడీ చేస్తున్నది. 'రైట్ నాట్ టు ఓట్' ప్రకారం అభ్యర్థి నచ్చకుంటే నోటాను ఎంచుకునే హక్కు ఓటరుకు ఉంటుంది. కానీ ఏకగ్రీవాల వల్ల ఈ అవకాశం లేకుండా పోతున్నది. దీనిపై పబ్లిక్ నుంచి ఈసీకి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఫోరం ఫర్‌గుడ్ గవర్నెన్స్ (ఎఫ్ జీజీ) కూడా ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ప్రతి పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని, అభ్యర్థి నచ్చకపోతే నోటాను ఎంచుకునే హక్కు ప్రతి ఓటరుకు కల్పించాలని, ఆ హక్కును కాపాడాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఎఫ్‌జీజీ కోరింది. అందుకే ఒక్క నామినేషన్‌వచ్చినా, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఒక్క నామినేషన్‌మాత్రమే మిగిలినా.. ఏకగ్రీవానికి తావులేకుండా నోటాను కల్పిత అభ్యర్థిగా ఉంచి, ఓటింగ్ పెట్టాలని ఈసీ భావిస్తున్నది. దీనిపై ఈ నెల 12న అన్ని రాజకీయ పార్టీలతో చర్చించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ తెచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నాయి.

# తెలంగాణలో జీబీఎస్ భయం..

**తరువాయి భాగం:**

నరాల నొప్పులతో అనారోగ్యం బారిన పడింది. దీంతో కుటుంబ సభ్యులు సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఇలా ఆమె వైద్యానికి లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం లేకుండాపోయింది. చివరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు.మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కారణంగా పలువురు మృతి చెందారు. ఇప్పటికే చాలా మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యాధితో మరణం సంభవించడం ఇదే మొదటిదని వైద్యులు తెలిపారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుందని.. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఈ జీబీఎస్ వ్యాధి గురించి ప్రజలు ఆందోళకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. బాధితుల్లో కొన్ని వారాల పాటు వ్యాధి లక్షణాలు ఉంటాయి. చికిత్సతో బాధితులకు నయం చేయొచ్చని అంటున్నారు.

బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగ నిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది అని వైద్యులు తెలిపారు.ముఖ్యంగా నరాలపైనే జీబీఎస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

# కటక్ వన్డేలో రోహిత్ సెంచరీ..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చాడు. గత కొన్ని నెలలుగా పరుగులు చేసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డ హిట్‌మ్యాన్.. ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో సెంచరీతో గదం తొక్కాడు. మెరుపు బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్ బౌలర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాడు. మునుపటి రోహిత్‌ను గుర్తు చేస్తూ.. సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలోనే 76 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు. విరాట్ కోహ్లీ తుది జట్టులోకి రావడంతో యశస్వి జైశ్వాల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. దీంతో రోహిత్‌తో పాటు గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. భారత్ ముందు 305 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. దీంతో వచ్చీ రాగానే భారత ఓపెనర్లు ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా రోహిత్ శర్మ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలోనే వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. క్రిస్ గేల్ (331 సిక్స్‌లు) అధిగమించాడు. రోహిత్ కంటే ముందు ఉన్ ఏకైక బ్యాటర్ షాహిద్ అఫ్రిదీ. అతడు వన్డే క్రికెట్‌లో 351 సిక్స్‌లు కొట్టాడు. ఇక ఆది నుంచి ఎటాకింగ్ గేమ్ ఆడిన రోహిత్.. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే 76 బంతుల్లోనే మూడంకెల మార్కును అందుకున్నాడు. రోహిత్ శర్మ కెరీర్‌లో ఇది రెండో వేగవంతమైన వన్డే సెంచరీ కావడం గమనార్హం. 2023లో అఫ్ఘానిస్థాన్‌తో మ్యాచ్‌లో అతడు 63 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ సెంచరీ ద్వారా రోహిత్ శర్మ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. ఇక ప్రస్తుతం ఉన్న యాక్టివ్ ప్లేయర్లలో అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక సెంచరీలు చేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (81), జో రూట్ (52) ఉన్నారు. తాజా సెంచరీతో రోహిత్ స్టీవ్ స్మిత్ (48)ను అధిగమించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు చేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. విరాట్ కోహ్లీ (50), సచిన్ టెండూల్కర్ (49) అతడి కంటే ముందు ఉన్నారు.

# కమిషన్ల కోసం కాంగ్రెస్‌లో గొడవలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో ఏ పని కావాలన్నా మంత్రులకు 30 శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనని.. కాంగ్రెస్ భూ మాత భూమేతలాగా అయిందని... పార్టీలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు కమిషన్ల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు. సిద్దిపేటలో యాదవ కులస్తులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు కీలక కామెంట్స్ చేసారు. దొంగ సర్వే చేసి...బీసీ జనాభా తగ్గించారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు 42 శాతం పదవులు ఇచ్చి, బీసీలకు ఉప ముఖ్య మంత్రి పదవి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క కులానికి న్యాయం చేయలేదన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ త్వరగా అమలు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ఇక్కడ దోచుకున్న డబ్బును ఢిల్లీకి పంపుతున్నాడు. సీఎం అయిన తర్వాత 11 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ కి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కూడా దొరకడం లేదు. కేసీఆర్ మన తెలంగాణ ఆత్మ గౌరవం నిలబెట్టారు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ యాదవుల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేసి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గొర్రె పిల్లలు ఇవ్వకుండా డీడీలు సైతం వాపస్ ఇచ్చారని హరీష్ రావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
10.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





కార్పొరేటర్ తో సమావేశమైన అరబిందో కాలనీవాసులు.

# దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తా

- మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళల ముందు ఉంటానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని అరబిందో కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్లో అన్ని రంగాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ పరిధిలో నెలకొన్న మౌలిక సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి,పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సహకారంతో పూర్తి చేస్తామన్నారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరబిందో కాలనీ అసోసియేషన్ సభ్యులు నారాయణరెడ్డి, లోకేష్, రమేష్, కె ఎస్ బాబు, దిలీప్, రాజశేఖర్ రెడ్డి, రాజేష్, అనిల్, సుధాకర్, రాము, చైతన్య, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ

**ఎల్కతుర్తి, విశాలభారతి:**

మండలంలోని ఊరు శివారులో ఉన్న వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న డాక్టర్ను TS 02EH 7684 గల ట్రాక్టర్ ఓనర్ అతనే డ్రైవర్ అతనే అల్లం సాంబరాజుగా గుర్తించారు. అతనిపై చట్టరీత్య కేసు ఫైల్ చేయడం జరిగినది డాక్టర్ను సీ చేసి కేసు నమోదు చేయడం జరిగినది ఇలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. వీరి వెంట కానిస్టేబుల్ బక్కయ్య విట్టల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది

- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జులు రావుల స్వామి,గుండెబోయిన ఐలయ్య యాదవ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపికా కిషోర్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మ కంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య కరుణాకర్ అశోక్, సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



శిల్పా పార్క్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయి

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

నేరాలను నియంత్రించేందుకు సిసి టీవీ కెమెరాలు ఎంత దూరం చేస్తాయని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పాపార్క్ కాలనీలో రూ.9.20 లక్షల వ్యయంతో 48 సీసీ కెమెరాలు అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శిల్పపర్ కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు కాలనీలో సీసీ కెమెరా ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నేరాలు నియంత్రణకు ప్రతి ఒక్క కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దానివల్ల నీరు శోధన నివారణకు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే నిధుల ద్వారా రూపాయలు కోటి సీసీ కెమెరాలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రామరాజు,సెక్రటరీ లవ కుమార్, ట్రెజరర్ అమర్నాథ్, జాయింట్ సెక్రెటరీ గుప్తాజీ, కాలనీవాసులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

# చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు
- గురునాథం చెరువు సుందరీకరణ
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నియోజకవర్గంలోని చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నామని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. అందులో భాగంగానే మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు ను నెక్సస్ సెలెక్ట్ మాల్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్, మల్లీ గావాడ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చెరువు సుందరీకరణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాగే కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదొక చక్కటి శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కీలకమైన సహజ వనరులను పునరుద్జీవింప చేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. నేటితో గురునాథం చెరువు దశాదిశ మారుతుందని ఎన్నో ఏళ్ల సమస్య నేటికీ శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. మురికి కోపం లాంటి చెరువు స్వచ్ఛమైన మంచినీళ్లు లాగా కీర్తించమని ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అలాగే చెరువు చుట్టూ పటిష్టమైన కంచె, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలుపేతం పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాడు శ్రీకాంత్,ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట,చైతన్య కాలనీవాసులు రమేష్, అవినాష్,లోకేష్,నాగ సుబ్బారెడ్డి, కార్తికేయ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్ హాల్స్ ఉపయోగపడాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు

**ఆమనగల్లు,విశాలభారతి :**

ప్రజల యొక్క అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హాల్స్ అందుబాటులో ఉండి ఉపయోగపడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆమనగల్లు మండల పరిధిలోని గౌరారం గ్రామంలో సి.హెచ్ శ్రీదేవి భాస్కరరావు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.బి గార్డెన్ (పంక్షన్ హాల్)ను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పంక్షన్ హాల్స్ సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈ రోజులో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్ద శుభకార్యాలు పంక్షన్ హాల్లోనే జరుపుతున్నారని అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పంక్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణ రావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల దశరథ్ నాయక్, కండె హరిప్రసాద్, అనురాధ పత్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం, మండల అధ్యక్షుడు జగన్, శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, పొనుగోటి అర్జున్ రావు, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీ నిట్ట నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి తదితరులున్నారు.



వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

## కొత్తగూడా లో శ్రీవెంకటేశ్వర స్వామి

# 20 వార్షిక బ్రహ్మోత్సవం

- అంగరంగ వైభవంగా ఊరేగింపు
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా లో శ్రీ అలర్మేల్ మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆ వెంకటేశ్వరుడి గోవింద నామస్మరణతో పులకించిపోయారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నారని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని స్వామి కృప ప్రజలందరిపై ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊట్ల కృష్ణ,ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్,ఊట్ల దశరథ్, మణిరత్నం,లక్ష్మణ్,శ్రీనివాస్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక చర్చాగోష్ఠిలో ప్రొ. పి.శంకర్

- ఎన్ బి టి పుస్తక ప్రదర్శన భేష్

**విశాలభారతి,ఓయూ:**

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 1 నుండి 9 వరకు నేషనల్ బుక్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ప్రపంచ పుస్తక ప్రదర్శనలో శుక్రవారం నాడు థీం పెవిలియన్, హాలు నెంబర్ ఐదు నందు. "ది రోల్ ఆఫ్ అన్ డివైడెడ్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్ ద కాన్స్టిట్యూట్ అసెంబ్లీ" అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో రెండు రాష్ట్రాల నుండి వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 4 గురు ఆచార్యులతో చర్చ గోష్టి నిర్వహించిన విషయం తెలిసిందే. చర్చ గోష్ఠి లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ మేనేజ్మెంట్ న్యూఢిల్లీ, అసోసియేట్ ప్రొఫెసర్ పారిపెల్లి శంకర్ , యోగివేమన విశ్వవిద్యాలయం నుండి ప్రొ. సతీష్ బాబుఢిల్లీ విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాల నుండి ప్రొ. రంగు ఝూన్సీ, ప్రొ. రెవ్వూరి నర్సయ్య లు పాల్గొన్నారు. సంధాన కర్తగా నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు ఎడిటర్ పత్తిపాక మోహన్ వ్యవహరించారు. రాజ్యాంగ పరిషత్ లో తెలుగువారు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది.75 సంవత్సరాల వేడుకల సందర్భంగా భారత రాజ్యాంగం ఏ విధంగా నిర్మాణం చేయబడింది దాని ద్వారా ప్రజాస్వామ్యం ఏ విధంగా పరిరక్షించబడి సమాన హక్కులు విధులు, బాధ్యతలు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటిఅంశాలపై ఆనాటి ఉద్దండులైన తెలుగువారు కృష్ణస్వామి అయ్యర్ ప్రకాశం పంతులు దుర్గాబాయి దేశ్ముఖ, సర్వేపల్లి రాధాకృష్ణన్, సరోజినీ నాయుడు ,ఎన్ జి. రంగా , కొండా వెంకట రంగాడ్డి, వివి గిరి వంటి వారి సలహాలు, సూచనలు, రాజ్యాంగ నిపుణులు భారత రాజ్యాంగం లో పొందుపరిచిన విధానం గురించి చర్చ కొనసాగింది. అంటే నేటి రాజ్యాంగం ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా రాయబడిందో నేటి తరం అర్థం చేసుకునే విధంగా చర్చ కొనసాగింది. బలమైన రాజ్యాంగ పునాదులపైనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం వెలుతుంది అని భక్తుల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వక్తలను ఎన్ బి టి ,శాలువా,జ్ఞాపిక లతో సత్కరించింది. ఎన్ బి టి చైర్ పర్సన్ మిలింద్ మరాఠీ మరియు ఎన్ బి టి డెరైక్టర్ పుస్తక ప్రదర్శన ఏర్పాట్లని ఘనంగా చేశారు.



## శత సహస్ర సూర్య నమస్కారాల పోటీల్లో సూర్యాపేట యువకుల ప్రతిభ

సూర్యాపేట, విశాలభారతి:

ఈ నెల ఫిబ్రవరి 9వ తారీకున రథసప్తమి సందర్భంగా వ్యాస మహర్షి యోగా సోసైటీ వారు సిద్దిపేట లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శత సహస్ర సూర్య నమస్కారాల పోటీల్లో సూర్యాపేట కు చెందిన దేశగాని ఉప్పలయ్య 25 సంవత్సరాల పైగా వయసు కలిగిన విభాగంలో 1052 సూర్య నమస్కారాలు, గరుడాచలం భాను ప్రసాద్ 25 సంవత్సరాల లోపు వయసు విభాగంలో 852 సూర్య నమస్కారాలు చేసి మెరిట్ సర్టిఫికేట్లు మరియు గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఈ పోటీల్లో 1484 మంది పాల్గొని మొత్తం నాలుగు లక్షల రెండు వేల ఒక్క వంద యాభై నాలుగు 4, 02,154 సూర్య నమస్కారాలు చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో రికార్డు నెలకొలపడం విశేషం.



## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎర్రబెల్లి విమర్శలు హాస్యాస్పదం

తొర్రూరు, విశాలభారతి:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి ఎర్రబెల్లి విమర్శలు హాస్యాస్పదమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోవడంలేదని, అభివృద్ధి చేసే వారిపై అక్కసు వెలగక్కుతున్నాడని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారికి పేరు దక్కవద్దని ఎర్రబెల్లి కుట్రలు పన్నడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అభిరాం నాయక్,పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్, జాటోత్ సంతోష్,మేఘ్య నాయక్, నల్లమాస మహేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు రోహిత్ కుమార్,గద్దల పరుశురాములు, నాయకులు మహమ్మద్ జలీల్, యనమల్ల శ్రీనివాస్, హేమంత్ నాయక్, చీకటి రమేష్ గౌడ్, ఉమగాని సంపత్,ఆకుల రవి, యూత్ నాయకులు త్యాగరాజు, మని,భవంతి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ముందుండాలి

సూర్యాపేట, విశాలభారతి:

సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో లయన్స్ క్లబ్ లు ముందుండాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జీఎస్టీ కొఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రీజియన్ 4లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏవరూ ఎలాంటి కార్యక్రమాలు చేసిన అవి మంచిగుంటే మిగతా క్లబ్ లు ఆచరిస్తాయన్నారు. సేవ చేయడం మానవ దర్మమని మనవంతుగా సమాజానికి ఉపయేగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి సభ్యుడు ముందు వరుసలో ఉండాలన్నారు. ముఖ్యంగా పేదల ఆకలి తీర్చడం, విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, మహిళలకు ఉపాధి కల్పించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నల్లగొండలో నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చెప్పుకోదగిందని అభినందించారు. అలాంటి కార్యక్రమాలను మిగతా క్లబ్ లు కూడా చేపట్టి విజయవంతంగా కొనసాగించాలన్నారు. లయన్స్ క్లబ్ అంటేనే సేవాక్లబ్ అని ప్రజలకు అవసరమైన సేవలను అందించి లయన్స్ క్లబ్ ను ముందు వరుసలో ఉంచేందుకు ప్రతి సభ్యుడు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు తీగల మోహన్ రావు, దోసపాటి గోపాల్, కోటేశ్వర రావు, యానాల మోహన్ రెడ్డి, నేతి రఘుపతి, కాపా మురళిక్రిష్ణ, మురలీధర్ రావు, ఎన్.బాలయ్య, గండూరి కృపాకర్, రాచకొండ శ్రీనివాస్, దేవిరెడ్డి రవిందర్ రెడ్డి, కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శభరి, మీలా వంశీ, బండారు రాజా, పటేల్ నర్సింహ్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## హంతకులను కఠినంగా శిక్షించాలి

- సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య

సూర్యాపేట, విశాలభారతి:

ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్ల కొండ కృష్ణ (బంటి) ను కుల దురంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీపిటిఎఫ్ కార్యాలయంలో కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువు హత్య ను నివారించడం ఎలా అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. బంటి భార్య భార్గవి కిప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల, మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989ని అమలు చేయాలని కోరారు. వంటి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ అధ్యక్షతన జరిగినఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండువగా వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు, విశాలభారతి:

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఆదివారం స్వామి కల్యాణం కన్నుల పండువగా కొనసాగింది. ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ మూర్తి విగ్రహాలను డప్పుడచప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి మండపానికి తీసుకొచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు యాదగిరి నర్సింహా శర్మ స్వామి వారి కల్యాణ తంతును ఘనంగా కొనసాగించారు. మంగళ వాయిధ్యాలు, వేదమంత్రాల సాక్షిగా వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వెల్జాల గ్రామంతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్, ఆయా మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఈ ఉత్సవాల్లో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, టాన్స్ సీటీఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ సాయిచంద్ రజిని, ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలు ఆవిష్కరణ

సూర్యాపేట, విశాలభారతి:




శ్రీ వాసవి మాత అనుగ్రహం తో విశ్వశాంతి, అందరికి ఆరోగ్యం, ఆర్య వైశ్యుల ఐక్యత కొరకు "ఓం శ్రీ వాసవి కోటి లిఖిత జప యజ్ఞం చేయ తలపెట్టినట్లు శ్రీ వాసవి మాత సేవా సమితి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి శాంతి ధామం, పెనుగొండ క్షేత్రం పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామీజీ వారి కరకమలములచే పెనుగొండ శాంతి ధామం దేవస్థానంలో ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆర్య వైశ్య కుల గురువు శాంతాశ్రమ మఠాధిపతి శ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ హలధిపూర్, కర్ణాటక వారి ఆశీర్వాదం కూడా తీసుకున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి మాత భక్తులకు ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞం పుస్తకాలు ఉచితంగా అందచేస్తామని తెలిపారు. స్వామి వారు ఓం శ్రీ వాసవి అమ్మ వారి పంచాక్షరీ మంత్రం వ్రాసిన వారికి అన్ని శుభములు కలుగుతాయని ఆశీర్వదించారని తెలిపారు. లిఖిత జపం వ్రాయుటకు ఆసక్తి ఉన్న వారు తెలిపితే పుస్తకాలను అందచేస్తామని వెల్లడించారు. కోటి లిఖిత జపం వ్రాయుట పూర్తి అయిన తర్వాత భక్తుల సహకారంతో జప యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు.



## చిగురు మామిడి మహిళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పోలు స్వప్న

చిగురుమామిడి, విశాలభారతి:


హైదరాబాద్ గాంధీ భవన్ లో మహిళా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి చేతుల మీదుగా చిగురు మామిడి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా చిగురుమామిడి గ్రామానికి చెందిన పోలు స్వప్నకి నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిగు రుమామిడి మండలం లో కష్టపడ్డారని గుర్తించి రెండవసారి చిరుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షత పదవి పోలు స్వప్న శ్రీనివాస్ ని నియమించడం జరిగిందని తెలిపారు. ఇట్టి నియమకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ కి చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపిన స్వప్న మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకి కృషి చేస్తానని తెలిపారు.

## ఇందుర్తిలో 198283 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

చిగురుమామిడి, విశాలభారతి:



42 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంఇందుర్తి జెడ్ పి హెచ్ స్ ప్రభుత్వ పాఠశాల లో చదివిన 198283 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఆదివారం రోజు ఇందుర్తి హైస్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అప్పుడు చదువు చెప్పిన గురువులనుహెడ్మాస్టర్, వెంకట్ నర్సయ్య ని, పూర్వ అధ్యాపకులు, నరహరి శర్మ, భూపతి రెడ్డి సత్య నారాయణ రెడ్డి ల ను శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం 42 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు 50 మంది ఓకే చోట చేరి రోజంతా ఆనందంగా గడిపారు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ చదువు చెప్పిన గురువులతో పాటు విద్యార్థులు ఒకరికొకరు పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, సింగరేణిలో జనరల్ మేనేజర్, సుధాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అంజయ్య, అశోక్ రెడ్డి టీచర్లు, వివేకానంద చిట్టంపల్లి, అడ్వొకేట్, రాజా రెడ్డి, భాగ్య రెడ్డి వ్యాపార వేత్తలు, కృష్ణమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్, పద్మ లక్ష్మి శారద తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి

విశాలభారతి జహీరాబాద్:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మొగుడంపల్లి మండలంలోని హరిచంద్ నాయక్ తాండలో,జరిగిన వివాహ రెసెప్షన్ వేడుకలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, హాజరై వధువు వరులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఉగ్గెలి రాములు,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ రాథోడ్,నాయకులు మైసయ్య, సాగర్ పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి

- శుభాకాంక్షలు తెలియజేసిన కాలనీవాసులు.

మేడిపల్లి,విశాలభారతి:

మేడిపల్లి మండలం ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో స్వరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన కాలనీవాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.కాలిని అభివృద్ధి కోసం నా వంతు ఎల్లవేళలా సహకరిస్తానని అని అన్నారు. ఎన్నికల భాగంగా నాకు మద్దతుగా నిలిచిన మాసయ్యగౌడ్, నాగభూషణం గౌడ్, శ్రీహరి, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఏవీబీ చారి, సర్వేశ్, దర్మయ్య ఒగ్గు, బాల్‌రాజ్, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులకు సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి గెలుపొందిన సందర్భంగా కాలినివాసులు పెద్ద ఎత్తున శుభాకాంక్ష





# నేత్రదానం పట్ల అపోహలు విడనాడాలి

**ఆమనగల్లు, విశాలభారతి:**

నేత్రదానం పట్ల సమాజంలో నెలకొన్న ఆపోహాలను పారద్రోలేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని చల్లంపల్లి గ్రామ యువ నాయకులు గుర్క అఖిల శ్రీకాంత్ అన్నారు. మరణానంతరం చేసే నేత్రదానం, అవయవదానాలతో ఇతరుల జీవితాలలో వెలుగులు నిండుతాయని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.చల్లంపల్లి గ్రామ యువ నాయకులు గుర్క అఖిల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వంపుగూడ, చల్లంపల్లి గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ యువ నాయకులు గుర్క అఖిల శ్రీకాంత్ యాదవ్ తో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి వైద్య నిపుణులు చంద్రశేఖర్ శిబిరానికి హాజరైన 480 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. ఐఓఎల్ ఆపరేషన్ నిమ్మితం సరోజినీ ఆసుపత్రికి పంపించినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ యువ నాయకుడు గుర్క శ్రీకాంత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నిరుపేదలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ శిబిరంలో డిఓఎ వాడపల్లి ఆనంద్,దివ్య అప్టిషన్ యం చంద్రశేఖర్,గ్రామ నాయకులు మర్ల శ్రీరాములు, గుర్క కొమురయ్య,నాయిని నరేందర్, దామోదర్ రెడ్డి, గుర్క ప్రవీణ్,గుర్క నాగరాజు, చిన్న నారాయణ, గుర్క అంజయ్య, ప్రభాకర్ యాదవ్,బండారి శేఖర్, మల్లేష్,వంశీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి :**

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల మహదేవుని ఆలయంలో వంటశాల షెడ్ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రతాప్ గౌడ్, కొమరగూడెం వెంకటేష్, మల్లేష్ యాదవ్, శ్రీరాములు, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2025

- అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు
- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

**పటాన్ చెరు,విశాలభారతి:**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతికసాంస్కృతికోత్సవాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎండీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొనడమే గాక, బోలెడంత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకున్నారు.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.రూపేష్, ఆత్మీయ అతిథిగా పాల్గొన్న SYNYCS గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ప్రమాణ2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు కార్యశాలలు, ఆటో ఎక్స్ పో. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ తో పాటు వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, నృత్యాలు, పాటల పోటీలను నిర్వహించారు. ఇవన్నీ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపకరించాయనడంలో సందేహం లేదు. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో నికితా గాంధీ, మంగ్లీ తమ హుషారు పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఇక చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం డీజే నైట్ ప్రదర్శనతో ప్రమాణ2025 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి గమనాన్ని కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో జంట నగరాలలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథ రావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు ఈ వేడుకలను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.



# రాపోలు శంకరయ్య"ను సన్మానించిన నత్తి మైసయ్య

- కీసరగుట్ట దేవాలయ డైరెక్టర్ గా రాపోలో శంకరయ్య
- అంబేద్కర్ ఆకాంక్షలను నెరవేర్చేందుకు అందరం కృషి చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**మేడిపల్లి, విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 312వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు శంకరయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.అనంతరం కీసరగుట్ట దేవస్థానం డైరెక్టర్ గా రాపోలు శంకరయ్య ఎన్నికైన సందర్భంగా నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో పుట్టి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి నిరంతరం కృషి చేస్తున్న రాపోలు శంకరయ్యకు కీసర దేవస్థానం కమిటీలో అవకాశం ఇవ్వడం సంతోషమని ఉన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి,ఎర్రమైసి గారి ఐలయ్య,బోడుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగల శివ,ప్రధాన కార్యదర్శి చిమ్మగళ్ళ శ్రీకాంత్, రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,కామగళ్ళ బాబు, దాన గళ్ళ సురేష్,ఎమ్మార్పీస్ ఏ రాజేష్,సవరపు బయన్నతదితరులు పాల్గొన్నారు.



# గోదాములతో రైతులకు మేలు

- రూ. కోటి 48 లక్షల వ్యయంతో గోదాం ప్రారంభం
- రైతులకు అండగా నిలుస్తామన్నా ఎమ్మెల్యే

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి**

గోదాములతో రైతులకు మేలు జరుగుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని పోచారంలో ఎంపీ పటేల్ గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూ. 1కోటి 48 లక్షల వ్యయంతో ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడానికి , రైతులకు అవసరమయ్యే ఎరువుల నిల్వకు సౌకర్యంగా ఉండడంతో పాటుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి గోదాంలు ఉపయోగపడతాయని అన్నారు. గతంలో గోదాంలు లేక రైతులు , అధికారులు ఇబ్బందులకు గురయ్యేవారని కానీ నేడు ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో గోదాంలు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, ఉపాధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డైరెక్టర్లు డొంకని యాదయ్య , మెట్టు శ్రీనివాస్ రెడ్డి, దోకూరి లింగారెడ్డి , శ్యాంసుందర్ రెడ్డి , యాదమ్మ , బూడిద బాల్రెడ్డి , మక్కపల్లి అంజయ్య , తోట్ల యాదమ్మ , కోళ్ల చంద్రు , జమ్మ శ్రీశైలం , శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి చిన్న , ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం.

- ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని షిరిడినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..షిరిడి నగర్ కాలనీ ముఖద్వారం నిర్మాణమునకు సహకరించిన కాలనీవాసులకు ఎల్లవేళలా అండగా ఉంటన్నాని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కౌన్సిలర్ బొడ్డ బిక్షపతి , హయత్ నగర్ గ్రామ పెద్దలు నక్క రవీందర్ , పారంద నర్సింగ్,పారంద అంజయ్య , పారంద రమేష్ , బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి పారంద మహేష్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వీరబాబు , నరసింహులు , రామకృష్ణ , ప్రవీణ్ రెడ్డి,యుగేందర్ , విక్రమ్ రెడ్డి, సత్యనారాయణ,సునీల్ , లక్ష్మీనరసింహారెడ్డి గారు, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రేమ్ కు ఘూన సత్కారం.

- ప్రేమ్ అందరి వాడు
- భవిష్యత్ లో మరిన్ని పదవులు అధిరోహించాలి

**విశాలభారతి, ఓయూ:**



ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఇటీవల సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో జరనల్ సెకరేటరిగా నియమితులైన సందర్భంగా ఓయూ దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ప్రేమ్ మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రేమ్ ఓయూ లోనే విద్యార్థి సంఘంలో చురుకుగా పనిచేస్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్నారని పలువురు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నుండి వచ్చి ప్రేమ్ విద్యార్థి సంఘాల్లో రాణిస్తు,ఉద్యోగం సాధించి నేడు సచివాలయంలో జనరల్ సేకరేటరిగా గెలుపొందటం హర్షణీయం అన్నారు.మరొక వైపు సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో అధ్యక్షుడు గా శ్రీనివాస్ రెడ్డి ఒక వైపు దేశ సేవాలో సైన్యం చేస్తు ఇలా పట్టుబడి జాబ్ కొట్టి నేడు అధ్యక్షుడు కావడం హర్షణీయం అన్నారు. తనకు ఓయూ లో సత్కార సభను నిర్వహించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారపరాజు. రామచంద్ర రావు , సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.శ్రీనివాస్ రెడ్డి, ట్రేజరర్ వి.కైలాసం,మాజీ ఎంపీ సీతారాం నాయక్ ,కార్యవర్గ సభ్యులు అయోష , రాము, శ్రీనివాస్ రెడ్డి, నిరాజాక్షి ,వంశిధర్ రెడ్డి, యామిని, తో పాటుగా డా.రామకృష్ణ, కళ్యాణ్ నాయక్, డా.కృష్ణ, డా.వీరబాబు,డా.నరేందర్ రెడ్డి,సురేష్ ,డా.కిషన్ రావు,తో పాటు పలు విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, ప్రేమ్ మిత్రులు ఓయూ విద్యార్థులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ నూతన రక్షిత ప్రహరీ గోడ

- ఆ గోడను ప్రారంభించినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి,విశాలభారతి:**



కెపిహెచ్బి 5'వ పేస్ లోని ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో నూతన రక్షిత ప్రహరీ గోడను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.గత కొంతకాలంగా ప్రహరీ గోడ నిర్మాణంలో కొన్ని సమస్యలు తలెత్తగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇరు వర్గాలను పిలిచి సయోధ్య కుదిరిచి సమస్యను పరిష్కరించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించిన ఇండిస్ వన్ సిటీ కమిటీ సభ్యులు రాజేశ్వరరావును కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఇండీస్ వన్ సిటీ చైర్మన్ రాచ వెంకీ, కార్యదర్శి ఏచూరి రవి, కోశాధికారి నవనీత్ మెహతా, డైరెక్టర్స్ రాణి ,శ్రీవిద్య, మీనా రెడ్డి ,వెంకట్ నాయుడు, నరసింహారావు ,పట్టాభి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ప్రధాన ఎజెండా

- రూ.77 లక్షల 50 వేల నిధులతో గోదాం నిర్మాణం
- గోదాం ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. యాచారం లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి తో కలిసి ఆదివారం ప్రారంభించారు. రూ.77 లక్షల 50 వేల నిధులతో నిర్మించిన గోదాం.. ఎరువుల్ని నిలువ ఉంచేందుకు రైతులకు ఉపయుక్తంగా ఉండనుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం పనిచేస్తుందని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలను అందజేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూనే రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందనున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, ఏఎంసి చైర్మన్ గుర్నాథ్ రెడ్డి , సహకార సంఘం డైరెక్టర్లు , సీఈఓ నాగరాజు , సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
10.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## కాంగ్రెస్ పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక

**దేవరప్పుల, విశాలభారతి:**

చిన్నమాదురు గ్రామంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపుమేరకు,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా వీరారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, (ఓసి ) రాంపల్లి పరమేష్,(బీసీ ) మేడ అంజయ్య, ( ఎస్సీ ) అనగానీ మౌనిక, (బీసీ) మంగ ఉజ్వల (బీసీ) ,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను పేద, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, నిరుపేదలకు న్యాయం చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ దశరథ, జిల్లా జైంట్ సెక్రెటరీ ముసి గుంపుల నరేష్, ఫైమ్మెన్ కమిటి ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గంగోత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

గరిడేపల్లి మండలంలోని ఆగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం రోజు ఆర్ఎంపి కిరణ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల శ్రీ గంగోత్రి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల శ్రీ గంగోత్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె మహేష్ మాట్లాడుతూ బీపీ, షుగర్, థైరాయిడ్ ఉన్న వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అవసరమైన వారికి బి పి,షుగర్ టెస్ట్ చేసి, అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అగ్రహారం ఆర్ఎంపి కిరణ్ మరియు గ్రామ సభ్యుల తో డాక్టర్ మహేష్, డాక్టర్ ఉమా లకి శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ మా అగ్రహారం గ్రామానికి వచ్చి, ఉచిత పరీక్షలు చేసి,అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది , పద్మ, వేణు ,చందు. సైదులు హరికృష్ణ .తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ సామాజిక వర్గ పిల్లల విద్యాభివృద్ధికి కాకతీయ విద్యా ట్రస్ట్ చేయూత

**మణుగూరు, విశాలభారతి:**

కాకతీయ విద్యా ఫౌండేషన్ నాయకులు గూడూరు సత్యనారాయణ ఆదివారం నాడు మణుగూరు విచ్చేసిన సందర్భముగా కమ్మ సంఘం నాయకులు స్వాగతం పలికారు. కమ్మ సంఘం సేవా కార్యక్రమాలు గురుంచి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా కమ్మ పేద విద్యార్థులకు ఆంధ్రా, తెలంగాణ రాష్టాల్లో ఉచిత విద్య, హాస్టల్ వసతి లు కల్పిస్తున్నామని, అలాగే కమ్యూనిటీ కిచెన్ ద్వారా సేవలు అందిస్తూన్నామని మీ పరిధిలో ఎవరైనా తలిదండ్రులను కోల్పోయిన పేద విద్యార్థులకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని , ముందుగా మీ మండల పరిధిలో ఎంతమంది పేద విద్యార్థులు ఉన్నారో గుర్తించి వారికి అవగాహన కల్పిచాలని 6,7 మరియు 8 వ తరగతి విద్యార్థులకు ఈ అవకాశం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కమ్మ సంఘ గౌరవ అధ్యక్షులు దండా రాధ కృష్ణ, వీరపనేని చెన్న కేశవులు, అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, కమిటి సభ్యులు తోటకూరి సతిష్ కుమార్, ఈరెల్లి అచ్చయ్య చౌదరి, ఉడతానేని రవి, ధారపనేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- **కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిలు సందగాళ్ల సతీష్ గౌడ్,ఆవల యేసు**

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు ధామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జులు సతీష్ గౌడ్, ఆవుల యేసు పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెల్లాలి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేన రెడ్డి పెద్ద కొండూరు మాజీ ఎంపీటీసీ బద్ధం కొండల్ రెడ్డీ. మాజీ సర్పంచ్ బద్దం పండు రెడ్డీ, పిన్నిటి సత్తి రెడ్డి, కే. వెంకట్ రెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, పోలాబోయేనా ఐలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి

**జహీరాబాద్, విశాలభారతి:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మొగుడంపల్లి మండలంలోని హరిచంద్ నాయక్ తాండలో,జరిగిన వివాహ రెసెప్షన్ వేడుకలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,హాజరై వధువు వరులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఉగ్గెలి రాములు,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ రాథోడ్,నాయకులు మైసయ్య, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# యంజాల్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో దారుణం

- **చికిత్స పొందుతూ కార్మికుడు సత్యం మృతి**
- **వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన**
- **మద్దతు తెలిపిన సీపీఎం, సీపీఐ నేతలు**







**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లి క్రాస్‌రోడ్డులోని యంజాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రోగి సత్యం ఆదివారం మృతి చెందాడు. ఆస్పత్రిలో చేర్పించినప్పటి నుంచి బాగానే ఉన్న సత్యం ఆదివారం తెల్లవారుజామున హఠాత్తుగా మరణించారు. దీంతో డాక్టర్లు సరైన వైద్యం అందించకపోవడంతో, వారి నిర్లక్ష్యం వల్లే సత్యం మరణించాడని ఆరోపిస్తూ ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. వీరికి సీపీఎం, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు సమాధానమిస్తూ సత్యం గౌడ్ కార్డియాక్ అరెస్ట్‌తో చనిపోయాడని, తమ తప్పిదమేమీ లేదని సముదాయించే ప్రయత్నం చేశారు. చివరకు కార్మిక సంఘం నాయకులు, ఆస్పత్రి యాజమాన్యంతో చర్చలు జరిపి... మృతుడి బంధువులకు నచ్చజెప్పి పంపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్, సీపీఐ నాయకులు ఓరుగంటి యాదయ్య, శివ, సీపీఎం నాయకులు ఎం .సత్యనారాయణ, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## నిమ్న వర్గాల ఆత్మగౌరవం మందకృష్ణ

**తొర్రూరు, విశాలభారతి:**

నిమ్మ వర్గాల ఆత్మగౌరవ పతాక మందకృష్ణ మాదిగ అని ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యలు అన్నారు. పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను హైదరాబాదులో తొర్రూరు డివిజన్ ఎంఈఎఫ్ నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సోమవారం ఐలయ్య, బుచ్చయ్య మాట్లాడుతూ దళిత, నిమ్న వర్గాల హక్కులకై నినదిస్తున్న గొప్ప పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ అని, సాంఘిక సమానత్వమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నాడని తెలిపారు. ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు విభజించాలని, దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం జరగాలని లక్ష్యంతో 1994లో ఎంఆర్ పీఎస్ ను స్థాపించాడన్నారు.30 ఏళ్ల మందకృష్ణ ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న మందకృష్ణ ను గుర్తించికేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయడం గర్వ కారణమని తెలిపారు. కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు కుంట కొమ్ము బిక్షపతి, తాటికాయల సురేందర్, నెమ్మది రాంబాబు, శంకర్, గుండాల రంజిత్, ఎర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారు

**తొర్రూరు, విశాలభారతి:**

ఈ విశ్వానికి సృష్టికర్త అయిన పరమశివుని స్మరిస్తూ భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారని పస్తం సాంబ అన్నారు. 41వ రోజు శివ మండల దీక్ష ధరించిన సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన శివ పటం పూజ నిర్వహించారు.గురుస్వాములైన నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు వారితో పూజ కార్యక్రమలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వాములు నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు మాట్లాడుతూ పస్తం సాంబ 41వ రోజు శివ మండల దీక్షను నిర్వహించారని తెలిపారు.శివదీక్ష వ్యవధి 21 రోజులు అర్ధమండలం,41 రోజులు మండలం,108 రోజులు మహా మండలం అని అన్నారు.

## మత్స్యగిరి ఇంద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**సైదాపూర్, విశాలభారతి:**



మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ మచ్చ గిరింద్ర స్వామిని ఆదివారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకపోవడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయనకు నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ సింగిల్ విండో అధ్యక్షులు సోమారపు రాజయ్య,మాజీ సర్పంచ్ అబ్బిడి పద్మరవీందర్ రెడ్డి నాయకులు బిల్ల వెంకట్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,పైడిపల్లి అరవింద్,భగవాన్ రెడ్డి,వెంగళ రవి తదితరులు పాల్గొన్నారు.



## సూరజ్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు సూరజ్‌నగర్ కాలనీ ఫేజ్ 3లో నూతన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజల అవసరాల నిమిత్తం ఈ భవనం అన్ని సౌకర్యాలతో నిర్మించడం హర్షనీయమన్నారు. కాలనీ వాసులు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలోనే యూజీడీ పనులు, సీసీ రోడ్లు పూర్తవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, స్థానిక కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, సామ భీంరెడ్డి, కొశికె ఐలయ్య, పులగుర్రం విజయానంద్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, రేవెల్లి యాదగిరి, గుండ ధన్‌రాజ్, మేతరి దర్శన్, దాసరి సుధాకర్ రెడ్డి, కొత్తకుర్మ కుమార్, బొగ్గు శ్రీను, కాలనీ అధ్యక్షులు భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకువెళ్లాలి

- **బత్తుల విప్లవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి**

**చౌటుప్పల్, విశాలభారతి:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలని ఎనగంటి తండా గ్రామం కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్ గౌడ్ అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎనగంటి తండా గ్రామ శాఖ కరెంటోతూ రాజు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఆ గ్రామ స్థానిక ఎన్నికల ఇన్చార్జీలు బత్తుల విప్లవ్ గౌడ్ పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాల పై పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, హము నాయక్ నాను నాయక్ రఘు నాయక్ గుణామ సక్కు నాయక్, రాము నాయక్,గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.